www.hamsakalam.com

PRGI TGTEL/26/A3129

# హంస కలం వార్త

సంచలన తెలుగు దినపత్రిక

HAMSAKALAM VARTHA

ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి



మేడ్చల్ మల్కాజిగిరి | ఆగస్టు 31 సోమవారం 2026 | సంపుటి : 1 | సంచిక : 102 | పేజీలు : 8 | వెల రూ. 4.00/- | ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి

MEDCHAL ,MALKAJGIRI | MONDAY AUGUST 31 2026 | VOL:1 | ISSUE: 102 | PAGES:8 | Rs. 4:00 | EDITOR:VADLA. Madhusudan chary




హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడంతోపాటు సంక్షేమం, సామాజిక న్యాయం, వ్యవసాయం, మహిళా సాధికారత, విద్య, వైద్యం, ఉద్యోగ కల్పన, పెట్టుబడులు, మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు వెల్లడించింది. వెయ్యి రోజుల పాలనలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతికి సంబంధించిన గణాంకాలను ప్రభుత్వం విడుదల చేసింది.

రైతు సంక్షేమానికి రూ. 1.68 లక్షల కోట్లు

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల సంక్షేమం కోసం రూ. 1.68 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. రూ. 2 లక్షల వరకు పంట రుణమాఫీతో 25 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం కల్పించినట్లు పేర్కొంది. రైతు భరోసా కింద రూ. 36 వేల కోట్లకుపైగా పెట్టుబడి సాయం అందించింది. సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లించడంతోపాటు గత యాసంగిలో 81.12 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించింది.

మహిళలకు మహాలక్ష్మి.. గృహజ్యోతి

మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలు 335 కోట్లకుపైగా ఉచిత ప్రయాణాలు చేసినట్లు (మిగతా 2వ పేజీలో..)

## భారతీయులకు ఉజ్బెకిస్థాన్ గుడ్ న్యూస్.. 30 రోజుల వీసా ఫ్రీ ప్రయాణం

పర్యాటకం, వాణిజ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఉజ్బెకిస్థాన్ నిర్ణయం

గతేడాది తొలిసారి 1 బిలియన్ డాలర్లు దాటిన ద్వైపాక్షిక వాణిజ్యం

భారత్ తమకు నమ్మకమైన భాగస్వామి అని చెప్పిన ఆ దేశ అధ్యక్షుడు

ప్రధాని మోదీ తాష్కెంట్ పర్యటనలో వెలువడిన ఈ కీలక ప్రకటన

భారత పౌరులకు ఉజ్బెకిస్థాన్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. భారతీయులకు 30 రోజుల పాటు వీసా రహిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ప్రకటించింది. ఇరు దేశాల మధ్య పర్యాటకం, వ్యాపార సంబంధాలు, ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉజ్బెకిస్థాన్‌లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీతో ఆ దేశ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ జరిపిన ఉన్నత స్థాయి చర్చల అనంతరం ఈ ప్రకటన



## నేడే వెలిగొండకు కృష్ణమ్మ పరుగులు.. దశాబ్దాల కలను నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబు

నేడే వెలిగొండ ఫేజ్-1 ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల కృష్ణా జలాల విడుదల

మూడు దశాబ్దాల కరువు ప్రాంత రైతుల కల సాకారం



సాగు, తాగునీటితో పాటు ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

నిర్వాసితులకు వేగంగా పరిహారం అందించిన కూటమి ప్రభుత్వం

మార్కాపురం జిల్లా ప్రజల మూడు దశాబ్దాల (మిగతా 2వ పేజీలో..)

## వికారాబాద్ రైల్వే పనులను పరిశీలించిన కేంద్రమంత్రికిషన్ రెడ్డి

వికారాబాద్ జిల్లా:ఆగస్టు30

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమృత్ భారత్ లో భాగంగా రూ"27 కోట్లతో స్టేషన్లో చేపట్టిన వివిధ పనులను పరిశీలించి పనుల పురోగతిపై రైల్వే అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనులను నాణ్యతా ప్రమాణాల తో, నిర్ణీత సమయం లో పూర్తి చేయాలని (మిగతా 2వ పేజీలో..)




## బిజెపి గూటికి కొండ సురేఖ ?

,హైదరాబాద్:ఆగస్టు 30

తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర పోరుకు తెరలేస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలు, ముఠా తగదాలను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మక అడుగులు వేస్తున్న ట్లు తెలుస్తుంది, ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్న కొండ సురేఖ,గతంలో బీఆర్ఎస్ శ్రేణులతో తీవ్రస్థాయిలో శత్రుత్వం పెంచుకొని ఆ పార్టీని వీడి రావడం బిఆర్ఎస్ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేయడం తో తిరిగి కెసిఆర్ గూటికి వెళ్లే పరిస్థితి లేదు, ఆ తలుపులు పూర్తిగా మూసుకుపో యాయి ఇక మిగిలిన ఒకే ఒక ప్రధాన జాతీయ పార్టీ బిజెపి, ప్రస్తుత రాజ కీయ సమీకరణల్లో కొండ సురేఖకు బీజేపీ



హంస కలం వార్త

## వికారాబాద్ రైల్వే పనులను పరిశీలించిన కేంద్రమంత్రికిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ తో పాటు తెలంగాణ లోనే 42 రైల్వే స్టేషన్ లు ఏకకాలంలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి ఆధ్వర్యంలో కవచ్ టెక్నాలజీ ద్వారా ప్రమాదాల నివారణ కు దోహదపడుతుం దన్నారు. బుల్లెట్ ట్రైన్ మన తెలంగాణకు వస్తే దేశంలోనే ప్రథమ స్థానంలో తెలంగాణ నిలుస్తుందన్నారు. బుల్లెట్ ట్రైన్ నడవడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా నివారించవ చ్చు అన్నారు. గతంలో రైళ్లు ఎక్కితే ముక్కు మూసుకొని ప్రయాణం చేయవల సిన పరిస్థితి ఉండే దని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ ప్రభుత్వం హయాం లో రైల్వే శాఖలో పరిస్థితులు పూర్తిగా మారిపోయా యని తెలిపారు. రైళ్లలో పరిశుభ్రతను పాటిస్తున్నామని అన్నారు. ప్రయాణికులకు మరిన్ని మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, తెలంగాణలో రైల్వే రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

## బిజెపి గూటికి కొండ సురేఖ ?

(మొదటి పేజీ తరువాయి)

వైపు చూడక తప్పని పరిస్థితి నెలకొంది, ప్రస్తుతం వరంగల్ జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న మంత్రి కొండా సురేఖ చుట్టూ రాజకీయాలు వేగంగా మారుతు న్నాయి. ఒకవేళ కాంగ్రెస్ అధిష్టానం సురేఖపై క్రమశిక్షణా వేటు వేస్తే, ఆమెను తమ గూటికి చేర్చుకో వాలని కమలం నాయకత్వం గుట్టు చప్పుడు కాకుండా చక్రం తిప్పుతున్నట్లు సమాచారం. పీసీసీ క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగా మంత్రి కొండా సురేఖ ను కేబినెట్ నుంచి తప్పించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు జోరందుకున్నాయి. ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్న బీజేపీ అగ్రనాయకత్వం, ఆమెకు ఆహ్వానం పలికేందుకు సిద్ధమై నట్లు సమాచారం. ఢిల్లీ బీజేపీ పెద్దలతో మంచి సంబంధాలు న్న తెలంగాణకు చెందిన ఒక ముగ్గురు ఎంపీల్లో ఒకరు ఇప్ప టికే కొండా మురళితో రహస్యంగా సంప్రదిం పులు జరుపుతున్నా రనే ప్రచారం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. సెప్టెంబరు 3 లేదా 4వ తేదీల్లో కాంగ్రెస్ అధిష్టానం కొండా సురేఖపై తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశముంది. ఒకవేళ సురేఖపై వేటు పడితే... కొండా ఫ్యామిలీ కాంగ్రెస్‌లో నే కొనసాగుతుందా? లేక కమలం తీర్థం పుచ్చుకుని హస్తం పార్టీకి షాక్ ఇస్తుందా? అనేది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠగా మారింది. తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో బీజేపీకి బలమైన పునాదులు ఉన్నాయి. గడిచిన ఎన్నికల్లో ఈ ప్రాంతా ల నుంచే ముగ్గురు ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు విజయం సాధించారు. అయితే, ఒకప్పుడు హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లో బీజేపీకి మంచి ఆదరణ ఉన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత సరైన మాస్ లీడర్ లేకపోవడంతో ఆ జిల్లాలో పార్టీ గ్రాఫ్ పడిపోయింది. ఇప్పుడు కొండా దంపతుల రూపంలో ఒక బలమైన మాస్ లీడర్‌షిప్‌ను తమ వైపు తిప్పుకోవడం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తిరిగి జెండా పాతాలని బీజేపీ భావిస్తోంది.

## భారతీయులకు ఉజ్బెకిస్థాన్ గుడ్ న్యూస్.. 30 రోజుల వీసా ఫ్రీ ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి)

వెలువడింది. ప్రధాని మోదీతో భేటీ సందర్భంగా మిర్జియోయెవ్ మాట్లాడుతూ.. భారత్ తమకు 'నమ్మకమైన వ్యూహాత్మక భాగస్వామి' అని అభివర్ణించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలు వేగంగా విస్తరిస్తున్నాయని తెలిపారు. "గతేడాది తొలిసారిగా మన ద్వైపాక్షిక వాణిజ్యం 1 బిలియన్ డాలర్ల మార్కును దాటింది. గత కొన్నేళ్లుగా ఇరు దేశాల సంయుక్త సంస్థల సంఖ్య ఏడు రెట్లు పెరిగింది. ప్రస్తుతం భారత్, ఉజ్బెకిస్థాన్ మధ్య వారానికి 14 ప్రత్యక్ష విమాన సర్వీసులు నడుస్తున్నాయి" అని ఆయన వివరించారు. ఈ వీసా ఫ్రీ నిర్ణయంతో భారత పర్యాటకులు, వ్యాపారులకు ప్రయాణం మరింత సులభతరం కానుంది. కేవలం రాజకీయ, దౌత్యపరమైన సంబంధాలకే పరిమితం కాకుండా సాంస్కృతిక బంధాన్ని కూడా పటిష్ఠం చేసుకోవాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. తాష్కెంట్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి సెంటర్ ఫర్ ఇండియన్ కల్చర్, మహాత్మా గాంధీ సెంటర్ ఫర్ ఇండియన్ స్టడీస్ వంటి సంస్థలు సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి దోహదపడుతున్నాయని మిర్జియోయెవ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఉజ్బెకిస్థాన్‌లో యోగాకు విశేష ఆదరణ లభిస్తోందని, 2018లోనే ప్రత్యేకంగా యోగా ఫెడరేషన్‌ను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఉజ్బెకిస్థాన్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత 1992 మార్చి 18న భారత్‌తో దౌత్య సంబంధాలు ప్రారంభమయ్యాయి. 2011లో ఈ బంధం వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారింది. ప్రధాని మోదీ 2015 తర్వాత ఉజ్బెకిస్థాన్‌లో పూర్తిస్థాయి ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. తన పర్యటన ముగించుకున్న అనంతరం మోదీ, కిర్గిజ్ అధ్యక్షుడు సాదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బిష్కెక్‌కు చేరుకున్నారు.

# ప్రజాపాలనకు వెయ్యి రోజులు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తెలిపింది. దీంతో మహిళలకు దాదాపు రూ.11 వేల కోట్ల మేర ఆదా అయినట్లు పేర్కొంది. గృహజ్యోతి పథకం ద్వారా 53 లక్షలకుపైగా కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు వెల్లడించింది. 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు తెలిపింది. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.60,487 కోట్ల రుణాలు అందించడంతోపాటు రూ.1,900 కోట్ల వడ్డీ రాయితీ కల్పించినట్లు ప్రభుత్వం పేర్కొంది. మహిళా సంఘాలకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపింది.

**పేదల సంక్షేమానికి ప్రాధాన్యం**

పేదలకు 15 లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 3.38 కోట్ల మందికిపైగా ఆహార భద్రత కల్పిస్తున్నట్లు తెలిపింది. సొంతింటి కలను సాకారం చేసేందుకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొంది. అర్హత కలిగిన కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపింది. 2.25 లక్షల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా 43 లక్షలకుపైగా లబ్ధిదారులకు సామాజిక భద్రతా పింఛన్లు అందుతున్నాయని ప్రభుత్వం వెల్లడించింది.

**విద్య.. ఉద్యోగాలపై దృష్టి**

ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటివరకు 105 పాఠశాలలకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపింది. విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకాహారం అందించేందుకు రూ.720 కోట్లు కేటాయించినట్లు పేర్కొంది. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రూ.1,000 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.

**ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు**

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు ప్రభుత్వం వెల్లడించింది. గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో 2 వేల పడకల కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేపట్టింది. హైదరాబాద్ నలుదిక్కుల్లో టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుతోపాటు తొమ్మిది కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రత్యేక విభాగాన్ని, ఆహార కల్తీ నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది.

**పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానం**

టీజీ-ఐపాస్ ద్వారా రూ.1.29 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించింది. టీజీఐఐసీ భూముల్లో రూ.92,281 కోట్ల పెట్టుబడులతో 78 వేలకుపైగా ఉద్యోగ అవకాశాలకు మార్గం ఏర్పడిందని పేర్కొంది. హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల సంఖ్య 355కు పైగా ఉందని, 2026లో మరో 40 సంస్థలు నగరాన్ని తమ కేంద్రాలుగా ఎంచుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 2025-26లో రాష్ట్ర ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయని, ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాల సంఖ్య 12.14 లక్షలకు పెరిగిందని వెల్లడించింది.

**భవిష్యత్ తెలంగాణకు భారీ ప్రాజెక్టులు**

రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, మూసీ పునరుజ్జీవనం, భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ తదితర ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్రాన్ని పెట్టుబడులకు, పరిశ్రమలకు, సాంకేతిక రంగానికి ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొంది. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది.

# నేడే వెలిగొండకు కృష్ణమ్మ పరుగులు.. దశాబ్దాల కలను నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

నిరీక్షణకు తెరపడనుంది. కరువు నేల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం లిఖిస్తూ, వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు జాతికి అంకితం చేయనున్నారు. తన చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఈ ప్రాజెక్టును, తానే ప్రారంభించే అరుదైన అవకాశం చంద్రబాబుకు దక్కింది. లక్షలాది మంది రైతుల సమక్షంలో జరగనున్న ఈ కార్యక్రమంతో పశ్చిమ ప్రకాశం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి కృష్ణా జలాలను తరలించే ఈ బృహత్తర ఘట్టానికి సర్వం సిద్ధమైంది. ఫీడర్ కెనాల్ గేట్లను ఎత్తి, 10.7 టీఎంసీల కృష్ణా జలాలను నల్లమల సాగర్ రిజర్వాయర్‌లోకి ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేయనున్నారు. పోలవరం ప్రాజెక్టు తరహాలోనే వెలిగొండపై ప్రత్యేక దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం, గడిచిన రెండేళ్లలోనే ఈ ప్రాజెక్టు కోసం రూ.2,400 కోట్లకు పైగా ఖర్చు చేసింది. దీంతో కలగా మిగిలిపోతుందనుకున్న ప్రాజెక్టు ఇప్పుడు కళ్లముందు సాక్షాత్కరించింది. ఈ ప్రాజెక్టు పూర్తికావడంతో ప్రకాశం, మార్కాపురం జిల్లాల రైతాంగానికి సాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీంతో పాటు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలను పట్టిపీడిస్తున్న తీవ్రమైన ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందించే కార్యక్రమానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. కృష్ణమ్మ రాకతో కరవు నేలలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నిర్వాసితులైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. కేవలం మూడు విడతల్లోనే 6,206 కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారాన్ని వేగంగా అందించింది. అదనంగా మరో రూ.169 కోట్లను కూడా ప్రకటించింది. 2019 తర్వాత 18 ఏళ్లు నిండిన యువతకు రూ.2 లక్షల చొప్పున పరిహారం, 4,933 పశువులకు 30 రోజుల పాటు దాణా, 10 వేల కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేస్తున్నారు. నిర్వాసిత మహిళలను గౌరవించేలా చీర, పసుపు, కుంకుమ అందించాలన్న సీఎం ఆదేశాలతో అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ చారిత్రక ఘట్టాన్ని 'వెలిగొండ పండుగ'గా జరుపుకునేందుకు ప్రతి గ్రామం కళకళలాడుతోంది.

# హైదరాబాద్‌లో భారీ భూ కుంభకోణం

**హైదరాబాద్**

హైదరాబాద్‌లోని అజామాబాద్ పారిశ్రామిక వాడలో గల రూ.500 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించే యత్నాన్ని విరమించుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఆధీనంలో ఉన్న భూమిని సదరు సంస్థకు కాకుండా ఇతరులకు అప్పనంగా ధారాదత్తం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. బహిరంగ మార్కెట్లో వందల కోట్ల విలువ గల భూమిని కాంగ్రెస్ పార్టీకి చెందిన అనుయాయులకు తక్కువ ధరకు అప్పగించేందుకు చేస్తున్న ప్రయత్నాలను వెనక్కితీసుకోవాలన్నారు. మూడు దశాబ్దాలుగా ఆయిల్‌ఫెడ్ ఆధీనంలో 3 ఎకరాల 23 గుంటల భూమి ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన రూ.87 కోట్లు చెల్లించడానికి సొంత ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్‌ఫెడ్ సిద్ధంగా ఉన్నా, వారిని కాదని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించడం వెనుక దాగిన కుట్రను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన కాంగ్రెస్ సర్కార్ రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయిందని విమర్శించారు. 1987లోనే సుప్రీంకోర్టు ప్రయివేట్ సంస్థకు మొట్టికాయలు వేసి ప్రభుత్వానిదే హక్కు అని తేల్చినా కమీషన్ల కోసం కాంగ్రెస్ నేతలు తీర్పులనే తుంగలో తొక్కారని లేఖలో పేర్కొన్నారు. ఒక్క అజామాబాద్ అనే కాకుండా కోకాపేట, రాయదుర్గం, గచ్చిబౌలిలోనూ కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ దందా నడిపిస్తోందని ఆరోపించారు. స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా ఆస్తులు అమ్ముకుంటూ పోతే భవిష్యత్‌లో గుడికి, బడికి, చివరికి స్మశానానికి కూడా రాష్ట్రంలో స్థలం మిగలదని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి ఈ అక్రమ కేటాయింపును రద్దు చేసి, ఆ భూమిని ఆయిల్‌ఫెడ్‌కే దక్కేలా ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సొత్తును ప్రయివేట్ వ్యక్తులకు దోచిపెడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.



హంస కలం వార్త



# దుండిగల్‌లో ఘనంగా భోనాల పండుగ

( ఆగస్టు -30 హంస కలంవార్త)

"శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ" అమ్మవారి సేవలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సీఎంసీ దుండిగల్ సర్కిల్ పరిధి దుండిగల్ గ్రామంలో భోనాల పండుగను పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు





నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉ దేవాలయ చైర్మన్ జక్కుల కృష్ణా యాదవ్, మాజీ కౌన్సిలర్ అమురం గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మహేష్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, కోశాధికారి శ్రీనివాస్ గౌడ్, ధార వీరస్వామి, మంగలి యాదగిరి, పిట్ల నరేష్, మంత్రి యాదగిరి, ఎల్. శ్రీనివాస్ గౌడ్, బింగి క్రిష్ణ యాదవ్, బండి బీరప్ప, కుమ్మరి వీరేష్, కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యక్రమాలకు కమ్యూనిటీ హాళ్లు వేదికలు



(ఆగస్టు -30 హంస కలంవార్త)

లక్ష్మీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ శంకుస్థాపన సూరారం కాలనీల అభివృద్ధితో పాటు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంలో కమ్యూనిటీ హాళ్లు కీలక పాత్ర పోషిస్తాయని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు.129--సూరారం డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో నూతనంగా నిర్మించనున్న లక్ష్మీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీల్లో ప్రజలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టేందుకు కమ్యూనిటీ హాళ్లు చక్కటి వేదికలుగా ఉపయోగపడతాయని తెలిపారు. ఇలాంటి వేదికలు ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయన్నారు. లక్ష్మీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణ పనులను కమిటీ సభ్యులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు అమృత రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్ రావు, నాయకులు ఇంద్రసేన గుప్తా, యాదిరెడ్డి, రాఘవ రెడ్డి, సురేష్, మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి, వారాల వినోద్, కోల శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# హైదర్‌నగర్‌లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



(ఆగస్ట్ -30 హంస కలం వార్త )

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయం: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి, ఉమ్మడి హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్టలో సీనియర్ నాయకుడు సుబ్బరాజు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర విమర్శలు చేశారు. తనను గెలిపించిన పార్టీలకు వెన్నుపోటు పొడిచి పక్క పార్టీలకు మారడం ఆయనకు అలవాటుగా మారిందని ఆరోపించారు. ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు.తాను కౌన్సిలర్‌గా ఉన్న సమయంలోనే హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, నిజాంపేట్, రామ్‌నరేష్ నగర్ ప్రాంతాలకు నీటి సదుపాయంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాళ్లు, పార్కులు, పాఠశాలల అభివృద్ధికి కృషి చేశానని కృష్ణారావు తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన బ్రిడ్జిలు, ఆసుపత్రులకు కాంగ్రెస్ ప్రభుత్వం రిబ్బన్ కట్ చేసి వాటిని తమ ఘనతగా చెప్పుకుంటోందని ఆరోపించారు. అలాగే





22ఏ నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలుస్తారని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. నూతనంగా ప్రారంభమైన పార్టీ కార్యాలయం కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కేంద్రంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, సాయిబాబా, కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా, పి. శ్యామలరాజు, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, సంజీవరెడ్డి, శివరావు, వై. రమేష్, శ్రీనివాసరావు, శ్రీనివాస్ గౌడ్, పెద్ద భాస్కర్, శ్రీకాంత్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చేతుల మీదుగా "వాఫెల్ క్యాసిల్" ప్రారంభం..





( ఆగస్టు -30 హంస కలంవార్త)

125 - గాజుల రామారం డివిజన్ ద్వారకా నగర్ కమాన్ వద్ద సుమంత్ రెడ్డి, భాను ప్రకాష్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "వాఫెల్ క్యాసిల్" ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... యువత ఉద్యోగాన్వేషణ వైపు కాకుండా వ్యాపారం వైపు దృష్టిసారించడం చక్కటి పరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అంజన్ గౌడ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సాయం

(ఆగస్టు -30 హంస కలంవార్త )



లబ్ధిదారునికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి లో ముఖ్యమంత్రి సహాయనిధి ( సిఎంఆర్ఎఫ్ ) ద్వారా మంజూరైన రూ. 2 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును మూసాపేట్ డివిజన్‌కు చెందిన లిసైలాడ రఘు (తండ్రి: భానుమూర్తి)లికు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు.ఆదివారం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తన చేతుల మీదుగా లబ్ధిదారునికి రూ. 2,00,000 చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల సమయంలో సీఎంఆర్ఎఫ్ ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు.లబ్ధిదారుడు సైలాడ రఘు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్, ఎంఐఎం నాయకులు

( ఆగస్టు -30 హంస కలంవార్త )

20 మంది నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, ఎంఐఎం నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు సంతోష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన కొనసాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.తెలంగాణ అభివృద్ధి, సంక్షేమానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే అవసరమని ప్రజలు కోరుకుంటున్నారని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునే దిశగా పనిచేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హంస కలం వార్త

## ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల దుస్సాహసం

( ఆగస్టు -30 హంస కలంవార్త)





తహసీల్దార్ ఏర్పాటు చేసిన స్వాధీనం--హెచ్చరిక బ్యానర్ పీకివేత కబ్జాదారులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి: 'జనం కోసం' డిమాండ్ హాఫీజ్‌పేటలోని దీప్తిశ్రీనగర్ పరిధిలో సర్వే నంబర్ 151లో ఉన్న ప్రభుత్వ భూమి, రేగులకుంట సర్కారీ శిఖం భూములపై కబ్జా ఆరోపణలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ భూమిని పరిరక్షించే చర్యల్లో భాగంగా శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాధీనం, హెచ్చరిక బ్యానర్‌ను కబ్జాదారులు తొలగించి పీకిపారేయడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ప్రభుత్వ భూమిపై అనధికారికంగా ఎలాంటి కార్యకలాపాలు చేపట్టరాదని రెవెన్యూ అధికారులు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, వాటిని బేఖాతరు చేస్తూ ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన బ్యానర్‌ను తొలగించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉన్నదని, అధికారుల హెచ్చరికలను ధిక్కరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని 'జనం కోసం' డిమాండ్ చేసింది. ప్రభుత్వ భూమికి సంబంధించిన అధికారిక హెచ్చరిక బోర్డును తొలగించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణించి, బాధ్యులను గుర్తించి చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరింది. అధికారుల హెచ్చరికలను ధిక్కరిస్తే చర్యలు తప్పవు ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా అధికారులు చేపట్టిన చర్యలను ఎవరైనా అడ్డుకోవడం లేదా అధికారికంగా ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను తొలగించడం జరిగితే, సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని 'జనం కోసం' పేర్కొంది. సర్వే నంబర్ 151లోని ప్రభుత్వ భూమిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, భూమి హద్దులను నిర్ధారించి, అక్రమ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. అలాగే తొలగించిన హెచ్చరిక బ్యానర్‌ను తిరిగి ఏర్పాటు చేసి, భూమికి రక్షణ కల్పించాలని కోరింది. ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడేందుకు రెవెన్యూ అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## జై దుర్గామాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు



( ఆగస్టు- 30 హంస కలంవార్త )

బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు కుత్బుల్లాపూర్: బీజేవైఎం నాయకులు నాగరాజు ఆహ్వానం మేరకు మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డితో కలిసి 292--సాయిబాబా నగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు దేవర రమేష్ జై దుర్గామాత అమ్మవారిని, సేవాలాల్ మహారాజ్ ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని, సేవాలాల్ మహారాజ్‌ను దర్శించుకుని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని నాయకులు పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధికి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు నాగరాజు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీజేపీ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవం





( ఆగస్టు-30 హంస కలంవార్త)

జిల్లా అధ్యక్షుడిగా గిరివర్ధన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యాలయాన్ని ప్రారంభించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గిరివర్ధన్ రెడ్డికి పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. నూతన కార్యాలయం పార్టీ కార్యకలాపాలకు మరింత ఊతమివ్వడంతో పాటు ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండే వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా. ఎస్. మల్లారెడ్డి, మూగ జైశ్రీ, భరత్ సింహారెడ్డి తదితర నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

( ఆగస్టు -30 హంస కలంవార్త)

భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించుకుందాం: పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పర్వదినాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎమ్ ఐ జి కాలనీలో బోనాల ఉత్సవాల్లో భాగంగా మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి, తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, శ్రావణ మాస బోనాల పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మాజీ కార్పొరేటర్లకు, నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు, మహిళా సోదరీమణులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక బోనాల శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృప, ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.





### బోనాల కోసం రూ.20 కోట్ల నిధులు

తెలంగాణ ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఏర్పాట్లు చేయడం సంతోషకరమని గాంధీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ ఈ ఏడాది బోనాల ఉత్సవాల కోసం రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 92 దేవాలయాలకు రూ.30.71 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లుబోనాల ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారని గాంధీ తెలిపారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను జరుపుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గాంధీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా డెంట్రిక్స్ డెంటల్ హాస్పిటల్ ప్రారంభం




( ఆగస్టు - 30 హంస కలంవార్త )

ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుచిత్ర చౌరస్తా సమీపంలో డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "డెంట్రిక్స్ డెంటల్ హాస్పిటల్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ స్వయంగా హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ శిరీషకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. ఆధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి స్థానిక ప్రజలకు ఎంతగానో ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు కోల శ్రీకాంత్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



హంస కలం వార్త



# వైభవంగా శ్రీ దుర్గా భవాని అమ్మవారి పునఃప్రతిష్ఠాపన



( ఆగస్టు -30 హంస కలంవార్త)

ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సూరారం, 129-- డివిజన్ పరిధిలోని న్యూ శివాలయ నగర్‌లో శ్రీ దుర్గా భవాని అమ్మవారి నూతన దేవాలయ నిర్మాణం, పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. నూతనంగా నిర్మించిన ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని



ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేసిన నిర్వాహకులను, ఆలయ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పునఃప్రతిష్ఠాపన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వెంకటేష్ గౌడ్, అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు మణి కుమార్, కోశాధికారి వెంకటేష్, పృథ్వీరాజ్ గౌడ్, కమిటీ ఇన్‌చార్జ్ పల్నాటి శివకుమార్, మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు కొండకల్లా శ్రీనివాస్ రెడ్డి, వారాల వినోద్, కోల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల సంక్షేమం, ఆధ్యాత్మిక విలువలు, సామాజిక ఐక్యత కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని నాయకులు ఆకాంక్షించారు.



# విశ్వశాంతి కోసం వీరశైవ లింగాయత్ మహా పాదయాత్ర

(ఆగస్టు -30 హంస కలంవార్త )





పటాన్‌చెరు: విశ్వశాంతి, ప్రజల సుఖశాంతులు, సమాజ శ్రేయస్సు కోసం వీరశైవ లింగాయత్ మహా పాదయాత్ర కమిటీ, పటాన్‌చెరు వారి ఆధ్వర్యంలో మహా పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. పటాన్‌చెరు నుంచి బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం వరకు నిర్వహించిన ఈ మహా పాదయాత్రలో భక్తులు, వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ గారు మహా పాదయాత్రలో పాల్గొన్నారు విశ్వశాంతి కోసం నిర్వహిస్తున్న ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందించడంతో పాటు ప్రజల్లో శాంతి, సోదరభావాన్ని పెంచుతాయని ఆయన పేర్కొన్నారు.పాదయాత్రలో పాల్గొన్న భక్తులు భక్తిశ్రద్ధలతో వీరభద్ర స్వామిని స్మరిస్తూ ముందుకు సాగారు. అనంతరం బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, లోకకల్యాణం, విశ్వశాంతి కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ మహా పాదయాత్ర కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# రూ.45 లక్షలతో బోయిన్‌పల్లి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం





( ఆగస్టు -30 హంస కలంవార్త )

పైప్‌లైన్ అభివృద్ధి, విస్తరణ పనులు ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బోయిన్‌పల్లి: బోయిన్‌పల్లి పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.45 లక్షల నిధులతో చేపట్టిన పైప్‌లైన్ అభివృద్ధి, విస్తరణ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. ఇక్రిశాట్, బీహెచ్ఈఎల్, మధుపల్, అరిహంత్, సంజీవయ్య కాలనీ, కిరణ్ ఎంక్లేవ్, జవహర్ రైల్వే, జూపిటర్, రాధాస్వామి, ఎల్ఐసీ, ఆర్‌డటీ, వెంకటరెడ్డి కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చిన్న సామర్థ్యం కలిగిన పైప్‌లైన్ల కారణంగా ఆయా ప్రాంతాల ప్రజలు సరిపడా తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్తగా చేపడుతున్న పైప్‌లైన్ అభివృద్ధి, విస్తరణ పనులతో నీటి సరఫరా మరింత మెరుగుపడి ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయని అన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం, తాగునీటి సమస్యను పరిష్కరించడం తన ప్రధాన ప్రాధాన్యతల్లో ఒకటని ఎమ్మెల్యే తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. తాగునీటి సమస్యను గుర్తించి రూ.45 లక్షల నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు స్థానిక ప్రజలు, కాలనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు శ్రీమతి భానుక నర్మద మల్లికార్జున్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బంగారు పతకం సాధించిన హాకీ క్రీడాకారుడు అరవింద్ సామ్యూల్‌కు ఘన సన్మానం

(ఆగస్టు -30 హంస కలం వార్త)





ఇటీవల గుజరాత్‌లో జరిగిన హాకీ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన హాకీ క్రీడాకారుడు అరవింద్ సామ్యూల్‌ను క్రీడా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకువస్తున్న అరవింద్ సామ్యూల్‌ను తెలంగాణ హాకీ సంఘం అధ్యక్షుడు, హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల వైపు మరింతగా ఆకర్షితులు కావాలని, క్రీడల్లో రాణించే ప్రతిభావంతులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అరవింద్ సామ్యూల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాక్సర్ గిరిబాబుతో పాటు పలువురు క్రీడాభిమానులు, క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొని అరవింద్ సామ్యూల్‌కు అభినందనలు తెలిపారు.

# పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ ఉద్భవ్ క్లినిక్ మంచి పేరు



( ఆగస్టు -30 హంస కలంవార్త )

బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ "ఉద్భవ్ పీడియాట్రిక్ & పాలి క్లినిక్" మంచి పేరు సంపాదించు కోవాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఆకాంక్షించారు. 131--కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుదర్శన్ రెడ్డి నగర్‌లో డాక్టర్ సాహితీ, డాక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లి"ఉద్భవ్ పీడియాట్రిక్ & పాలి క్లినిక్"లిను ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. చిన్నారులకు అవసరమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రజల నమ్మకాన్ని పొందుతూ క్లినిక్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నూతనంగా ప్రారంభమైన ఈ క్లినిక్ ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. వైద్యులు డాక్టర్ సాహితీ, డాక్టర్ సంతోష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ రెడ్డి, సుధీర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు బాబు గౌడ్, ఎండి. నజీరుద్దీన్, రాకేష్ జాలిగం, వెంకటేష్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



హంస కలం వార్త

# రూ.కోటి సి ఎస్ ఆర్ నిధులతో 8 అదనపు తరగతి గదులకు శంకుస్థాపన



(ఆగస్టు - 30 హంస కలంవార్త )

ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతాం: పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కాజగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రౌండ్ టేబుల్ ఇండియా హార్ట్ 134 ఫౌండేషన్ సి ఎస్ ఆర్ నిధులతో రూ.కోటి అంచనా వ్యయంతో నిర్మించనున్న 8 అదనపు తరగతి గదుల భవన నిర్మాణ పనులకు ఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆయన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ



పాఠశాలకు అదనపు తరగతి గదుల భవన నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధులు అందించిన రౌండ్ టేబుల్ ఇండియా హార్ట్ 134 ఫౌండేషన్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజు పాఠశాలకు పండుగ రోజు అని, నూతన తరగతి గదులు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో నూతన భవనాన్ని నిర్మించడంతో పాటు టాయిలెట్ బ్లాక్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేసి త్వరలోనే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను సూచించారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునేలా తరగతి గదులను తీర్చిదిద్దుతామని చెప్పారు. సి ఎస్ ఆర్ సంస్థలు సామాజిక బాధ్యతగా చేపడుతున్న సేవలు అభినందనీయమని, ప్రతి ఒక్కరూ తమవంతుగా సమాజానికి సేవ చేయాలని గాంధీ అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యారంగ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని గాంధీ తెలిపారు. మియాపూర్‌లో 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలకు శంకుస్థాపన జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. అలాగే కొండాపూర్, చందానగర్ ప్రాంతాల్లో కోర్ అర్బన్ పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటానని గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఇండియా హార్ట్ 134 ఫౌండేషన్ చైర్మన్ వివేక్, సచిన్ మెతుకు, వైస్ చైర్మన్ కృష్ణ అగర్వాల్, సెక్రటరీ వికాస్ పామునుగుల్ల, ట్రెజరర్ ఆయుష్ అగర్వాల్, సభ్యులు స్మితా, సానిత్ గాంధీ, రమణ్, విక్రమ్ సూర్య తేజ, మన్మిత్, నమన్, అంకిత్, గౌరవ్, కునాల్, గిరీష్, రమేష్ కుమార్, హెడ్‌మాస్టర్ సరిత, నాయకులు గణేష్ ముదిరాజు, మంత్రిప్రగడ సత్యనారాయణ, సురేష్, వెంకటేష్, వేణుగోపాల్ రెడ్డి, రవి, శ్రీనివాస్, పింటు, మల్లేష్, జగదీష్, సల్లావుద్దీన్, రాజు, నాగేష్, అనిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆంజనేయ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

( ఆగస్టు -30 హంస కలంవార్త)

కాలనీ సమస్యల పరిష్కారానికి అండగా ఉంటా: బండి రమేష్ కూకట్‌పల్లి పరిధిలోని ఖైతలాపూర్ ఆంజనేయ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మహేందర్ ప్యానెల్ సభ్యులతో బండి రమేష్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ఆంజనేయ నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరగడం సంతోషకరమన్నారు. ఈసారి ఎన్నికల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాలనీ సంక్షేమ బాధ్యతలను స్వీకరించడం అభినందనీయమని అన్నారు. తాను కూడా ఆంజనేయ నగర్ సంక్షేమ సంఘం సభ్యుడినేనని, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సైతం ఇదే కాలనీలో ఉందని తెలిపారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన ఏ సమస్యనైనా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. నూతన కార్యవర్గం ఎప్పటికప్పుడు కాలనీలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కాలనీ అభివృద్ధి, సంక్షేమానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటానని బండి రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ, బీ బ్లాక్ ఇన్‌చార్జిలు తూము వేణు, నాగిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, లక్ష్మయ్య, ధర్మారావు, గోవింద్, రమణతో పాటు స్థానిక నాయకులు, నూతన కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.








# రాఘవేంద్ర కాలనీలో మురుగు నీటి సమస్యల పరిశీలన



( ఆగస్టు -30 హంస కలంవార్త )

సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి: చెరుకుపల్లి భరత్ సింహారెడ్డిజీడిమెట్ల: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో మురుగు నీరు, వర్షపు నీటి నిల్వ సమస్యలను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పరిశీలించారు. కాలనీ వాసులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించిన భరత్ సింహారెడ్డి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మురుగు నీరు, వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి



సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బి.వి. నారాయణ, బి. సతీష్, ఎం. శ్రీనివాస్, సతీష్ చక్రవర్తి, సోలార్ శ్రీనివాస్, కే. ఉపేంద్ర, ఆర్. చంద్రమౌళి, సాయిలు, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, మహీందర్ రెడ్డి, రామానుజం, బాలరాజు, రంగారావు, బప్పన్న, కొమరయ్య, నిఖిల్, చందు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజా నికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు. మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది. కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు. కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది. కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.



# పారదర్శకంగా ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపిక




( ఆగస్టు - 30 హంస కలంవార్త)

480 ఫ్లాట్లకు లక్కీ డ్రా.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి, : హైదరాబాద్ మహానగరంలో నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలిలోని నిర్మిత కేంద్రంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్ల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. హౌసింగ్ పిడి నాయక్, ఆర్డీవో శ్రీధర్, హౌసింగ్ బోర్డు సెక్రటరీ విమల, ఈ ఈ వాణి, ఏ ఈ ఓ వాసు, తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి గాంధీ లక్కీ డ్రా నిర్వహించి ఎంపికైన లబ్ధిదారుల పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గానికి 480 ఫ్లాట్లను లాటరీ ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతనే ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందిస్తామని స్పష్టం చేశారు. లక్కీ డ్రా అనంతరం అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన, ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిన తర్వాత తుది ఎంపిక







జరుగుతుందని తెలిపారు. అనంతరం 3--4 రోజుల్లోనే నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నిర్మాణ పనులను లబ్ధిదారులు ఎప్పుడైనా పరిశీలించవచ్చని, నాణ్యత విషయంలో వారికి పూర్తి హక్కు ఉంటుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ టవర్స్‌లో సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో బెడ్‌రూమ్, హాల్, కిచెన్‌తో ఇళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న ఇళ్లలో లబ్ధిదారుడి పేరుతో సుమారు 20--25 గజాల అన్‌డివైడెడ్ షేర్‌ను రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు చెప్పారు. లక్కీ డ్రాలో ఎంపికైన లబ్ధిదారులు సొంతింటి కల నెరవేరిందంటూ ఆనందం వ్యక్తం చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, నాయకులు గణేష్ ముదిరాజు, మంత్రిప్రగడ సత్యనారాయణ, రవి, జగదీష్, సల్లావుద్దీన్, పింటు శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ దయ భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలి



( ఆగస్టు - 30 హంస కలంవార్త )

బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, దుర్గా భవాని అమ్మవారి కరుణాకటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఆకాంక్షించారు. 132--జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్‌లో నూతనంగా నిర్మించిన దేవాలయంలో దుర్గా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన, బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. నూతనంగా నిర్మించిన ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని, అమ్మవారి ఆశీస్సులతో కాలనీవాసులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన, బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నదీమ్ రాయ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు నర్సింగ్ రావు, మురళీ, జి. యాదగిరి, పాండు, సుధా, వెంకటేష్, హరిబాబు, వి. శ్రీనివాస్, మానయ్య, అనంతయ్య, శ్రీనివాస్, కరీం, అతర్ భాస్కర్, బంధప్ప, సువర్ణ, రీతూ, రాణి, షీలా, నిర్మలా, శకుంతల తదితరులతో పాటు సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంటా సిద్ధిరాములు, కాలే నాగేష్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే గణేష్, ఇస్మాయిల్, కుంటి మల్లేష్, బాల మల్లేష్, బాబీ, చంద్రశేఖర్ రెడ్డి, కుంట వేణు, డీజే రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో వినాయక్ నగర్ ప్రజలందరూ సుఖశాంతులతో, ఐకమత్యంతో వర్ధిల్లాలని భక్తులు ఆకాంక్షించారు.



# స్టార్ ఆటగాడే.. కానీ 1300 రోజులుగా ఒక్క సెంచరీ లేదు!



పాకిస్థాన్ స్టార్ బ్యాటర్, పరుగుల యంత్రం బాబర్ అజామ్ టెస్టు క్రికెట్‌లో సెంచరీల కరవుతో ఇబ్బంది పడుతున్నాడు. ఒకప్పుడు అలవోకగా సెంచరీలు బాదిన అతను, గత 1300 రోజులకు పైగా మూడంకెల స్కోరును అందుకోలేకపోయాడు. 2022 డిసెంబర్ 26న కరాచీలో న్యూజిలాండ్‌పై చివరిసారిగా సెంచరీ (161) నమోదు చేసిన బాబర్, అప్పటి నుంచి 17 టెస్టుల్లో 36 ఇన్నింగ్స్‌లు ఆడినా ఒక్క శతకం కూడా చేయలేకపోయాడు. 2022లో బాబర్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఆ ఏడాది ఏకంగా 1,184 టెస్టు పరుగులు సాధించి, నాలుగు సెంచరీలు నమోదు చేశాడు. అయితే, ఆ తర్వాత అతని సెంచరీల ప్రవాహానికి అడ్డుకట్ట పడింది. స్వదేశంలో, విదేశీ పర్యటనల్లో, కెప్టెన్సీ మార్పుల మధ్య కూడా అతని సుదీర్ఘ నిరీక్షణ కొనసాగుతూనే ఉంది. మంచి ఆరంభాలు లభించినా వాటిని సెంచరీలుగా మలచడంలో విఫలమవుతున్నాడు. ఈ సుదీర్ఘ కరవు సమయంలో బాబర్ పలుమార్లు సెంచరీకి చేరువగా వచ్చాడు. 2024లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 81 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఇక ఈ ఏడాది (2026) వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో అయితే సెంచరీ ఖాయమనిపించింది. అద్భుతంగా ఆడి 88 పరుగులకు చేరుకున్న దశలో, సమన్వయ లోపం కారణంగా దురదృష్టవశాత్తు రనౌట్ అయి కేవలం 12 పరుగుల తేడాతో శతకాన్ని చేజార్చుకున్నాడు. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్‌లోనూ బాబర్ వైఫల్యం కొనసాగుతోంది. వేలి గాయం కారణంగా తొలి టెస్టుకు దూరమైన అతను, లార్డ్స్‌లో జరిగిన రెండో టెస్టులో 8, 6 పరుగులకే పరిమితమయ్యాడు. అయితే, బాబర్ పూర్తిగా ఫామ్ కోల్పోయాడని చెప్పలేం. ఎందుకంటే ఈ సమయంలోనూ అతను పలు అర్ధ సెంచరీలు సాధించి మంచి టచ్‌లోనే కనిపించాడు. వెస్టిండీస్ సిరీస్ తర్వాత ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లోకి కూడా తిరిగి వచ్చాడు. కానీ, కీలకమైన పదో టెస్టు సెంచరీ మాత్రం అతనికి అందని ద్రాక్షలా ఊరిస్తూనే ఉంది. ఈ నిరీక్షణకు ఎప్పుడు తెరపడుతుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఆ కోచ్ లు విషపూరితం.. బాబర్ వైఫల్యాలకు వారే కారణం: పాక్ మాజీ క్రికెటర్ యూసుఫ్ మండిపాటు

**బాబర్ అజామ్ ఫామ్ కోల్పోవడానికి కోచ్‌లే కారణమన్న మహ్మద్ యూసుఫ్**

**జట్టులోని కొందరు కోచ్‌లు ఆటకు విషం లాంటివారని తీవ్ర విమర్శలు**

**2022 డిసెంబర్ నుంచి టెస్టుల్లో సెంచరీ చేయలేకపోయిన బాబర్**

**ఆటగాళ్ల టెక్నిక్‌లోని లోపాలను సరిదిద్దడంలో కోచ్‌లు విఫలమయ్యారని ఆరోపణ**

**ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లోనూ పాకిస్థాన్ పేలవ ప్రదర్శన**

పాకిస్థాన్ టెస్ట్ కెప్టెన్ బాబర్ అజామ్ సుదీర్ఘకాలంగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతుండటంపై ఆ దేశ మాజీ క్రికెటర్ మహ్మద్ యూసుఫ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. బాబర్ ఫామ్ కోల్పోవడానికి, అతని టెక్నిక్‌లోని లోపాలను సరిదిద్దుకోలేకపోవడానికి జట్టులోని 'కొందరు కోచ్‌లే' కారణమంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాడు. వారిని "ఆటకు విషం లాంటి వారు" అని అభివర్ణిస్తూ సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో బాబర్ అజామ్ ఔటైన తీరును కామెంటేటర్ నాసిర్ హుస్సేన్ విశ్లేషించిన వీడియోను షేర్ చేస్తూ మహ్మద్ యూసుఫ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "కొన్నేళ్ల క్రితమే నేను ఈ విషయంపై హెచ్చరించాను. కానీ, బాబర్ చుట్టూ ఉన్న కొందరు నాసిరకం కోచ్‌లు అతనిలోని లోపాలను సరిదిద్దుకోవడానికి అనుమతించలేదు. సులభంగా పరిష్కరించగల సమస్యను కూడా వారు పట్టించుకోలేదు. ఆ వైఫల్యమే ఇప్పుడు పాకిస్థాన్ క్రికెట్‌ను ఈ పతనానికి లాగింది" అని యూసుఫ్ ఎక్స్‌లో పేర్కొన్నాడు. "ఈ కోచ్‌లు ఆట పట్ల విషపూరితమైన వారు. వారికి విజన్ లేదు, పురోగతిని అడ్డుకుంటారు, ప్రతిభావంతులైన ఆటగాళ్లను తప్పుదోవ పట్టిస్తారు. మన క్రికెటర్లు ఎవరి మాట వినాలో నేర్చుకోకపోతే వారి కెరీర్లు అనుకున్నదానికంటే ముందే ముగుస్తాయి. మన ఆటగాళ్ల బలహీనమైన టెక్నిక్ ఇప్పుడు బంగ్లాదేశ్ నుంచి ఇంగ్లండ్ వరకు బట్టబయలైంది" అని మండిపడ్డాడు. 2022 డిసెంబర్ తర్వాత బాబర్ అజామ్ ఇప్పటివరకు టెస్టుల్లో శతకం నమోదు చేయలేదు. అనేకసార్లు సెంచరీకి చేరువగా వచ్చినప్పటికీ విఫలమయ్యాడు. అతని ఫామ్‌తో పాటు పాకిస్థాన్ జట్టు ప్రదర్శన కూడా దారుణంగా ఉంది. విదేశాల్లో ఆడిన గత 10 మ్యాచ్‌ల్లో పాక్ 9 ఓడిపోయింది. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో లార్డ్స్ వేదికగా జరుగుతున్న టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పాక్ కేవలం 110 పరుగులకే కుప్పకూలింది. పేలవ ఫామ్ కారణంగా 2023 చివర్లో కెప్టెన్సీ కోల్పోయిన బాబర్‌ను, షాన్ మసూద్ సారథ్యంలోనూ జట్టు వైఫల్యాలు కొనసాగడంతో 2026 జులైలో తిరిగి కెప్టెన్‌గా నియమించిన సంగతి తెలిసిందే.



హంస కలం వార్త

## రెండో వారంలోనూ తగ్గని 'ఇరుముడి' జోరు... రికార్డు స్థాయిలో టికెట్ల అమ్మకాలు!



మాస్ మహారాజా రవితేజ నటించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద తన పట్టును ఏమాత్రం వదలడం లేదు. దర్శకుడు శివ నిర్వాణ రూపొందించిన ఈ సినిమా, విడుదలైన రెండో వారంలోకి ప్రవేశించినా వసూళ్ల పరంగా అదే దూకుడును ప్రదర్శిస్తోంది. కొత్త సినిమాల నుంచి పోటీ ఉన్నప్పటికీ, 'ఇరుముడి' ప్రేక్షకుల ఆదరణను నిలబెట్టుకుంటూ ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. ముఖ్యంగా రెండో శనివారం ఈ చిత్రం నమోదు చేసిన టికెట్ అమ్మకాలు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి.రెండో వారంలోకి అడుగుపెట్టిన తర్వాత కూడా సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. దీనికి నిదర్శనంగా ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో రెండో శనివారం ఒక్కరోజే ఏకంగా 3.76 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. సాధారణంగా రెండో వారంలో సినిమాల జోరు తగ్గుతుంది. కానీ, 'ఇరుముడి' మాత్రం వారాంతం మొదలవగానే మళ్లీ పుంజుకుంది. రెండో వారంలో రోజువారీ టికెట్ల అమ్మకాలను పరిశీలిస్తే, శుక్రవారం (8వ రోజు) 3.34 లక్షల టికెట్లు అమ్ముడవగా, శనివారం (9వ రోజు) ఆ సంఖ్య 3.76 లక్షలకు చేరడం సినిమాపై ఉన్న ఆసక్తిని స్పష్టం చేస్తోంది. వారంలో మిగిలిన రోజులతో పోలిస్తే రెండో శనివారమే అత్యధిక టికెట్లు అమ్ముడవడం విశేషం.తెలుగు రాష్ట్రాల్లోని అనేక కేంద్రాల్లో 'ఇరుముడి' మంచి ఆక్యుపెన్సీతో ప్రదర్శితమవుతోంది. ముఖ్యంగా వీకెండ్స్‌లో కుటుంబ ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో థియేటర్లకు వస్తుండటం సినిమాకు మరింత బలాన్నిస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను అధిగమించినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తొలి వారంలో భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా, రెండో వారంలోనూ అదే ఊపును కొనసాగించడం రవితేజ కెరీర్‌కు మరో కలిసొచ్చే అంశం. శనివారం నాటి స్పందనను బట్టి చూస్తే, ఆదివారం కూడా వసూళ్లు భారీ స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## డీఎస్పీ 'ఎల్లమ్మ'లో హీరోయిన్ ఫిక్స్.. యంగ్ బ్యూటీకి జాక్‌పాట్!

**బలగం దర్శకుడు వేణు దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'ఎల్లమ్మ'**

**హీరోగా నటిస్తూ సంగీతం అందిస్తున్న దేవిశ్రీ ప్రసాద్**

**కథానాయికగా యంగ్ బ్యూటీ అనంతిక సనిల్‌కుమార్ ఎంపిక**

**జానపద కళాకారుల ఆత్మగౌరవ పోరాటమే ఈ చిత్ర కథాంశం**

**దిల్ రాజు నిర్మాణంలో భారీ అంచనాలతో రూపొందుతున్న సినిమా**

'బలగం' చిత్రంతో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'ను ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రం ద్వారా కథానాయకుడిగా పరిచయం అవుతుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. 'మ్యాడ్', '8 వసంతాలు' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ బ్యూటీ అనంతిక సనిల్‌కుమార్‌ను కథానాయికగా ఖరారు చేసినట్లు సమాచారం.ఈ పాత్ర కోసం చిత్ర బృందం సాయిపల్లవి, కీర్తి సురేష్, మృణాల్ ఠాకూర్ వంటి పలువురు ప్రముఖ హీరోయిన్ల పేర్లను పరిశీలించింది. అయితే, చివరికి అనంతికతో ప్రత్యేకంగా లుక్ టెస్ట్, ఫోటోషూట్ నిర్వహించారు. ఆమె నటన, లుక్స్‌పై దర్శకుడు వేణు, నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడంతో ఆమెనే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది.ఈ చిత్రంలో దేవిశ్రీ ప్రసాద్ 'పర్షి' అనే డప్పు కళాకారుడి పాత్రలో కనిపించనున్నారు. 'బలగం' తరహాలోనే ఈ సినిమా కూడా గ్రామీణ సంస్కృతి, మానవ సంబంధాల పునాదులపై రూపుదిద్దుకుంటోంది. గ్రామ దేవత ఎల్లమ్మను నమ్ముకుని, తరతరాలుగా జానపద కళలతో జీవనం సాగించే కళాకారుల జీవితమే ఈ చిత్ర కథాంశం. సమాజంలో కళాకారులు ఎదుర్కొనే వివక్ష, అవమానాలను అధిగమించి తమ ఆత్మగౌరవాన్ని ఎలా నిలబెట్టుకున్నారనే సంఘర్షణను దర్శకుడు వేణు అత్యంత సహజంగా, భావోద్వేగభరితంగా చూపించనున్నారు.ఒకవైపు కథానాయకుడిగా నటిస్తూనే, మరోవైపు ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ స్వయంగా సంగీతం అందిస్తుండటం విశేషం. గ్రామీణ వాతావరణం, జానపద కళల నేపథ్యంతో వస్తున్న 'ఎల్లమ్మ' చిత్రం, ప్రేక్షకులకు మరో గొప్ప అనుభూతిని ఇస్తుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి







## తిరిగి షూటింగ్‌కు సిద్ధమైన రష్మిక.. ఇంట్లో గడిపిన రోజుల్ని మిస్సవుతా అంటూ పోస్ట్

'పుష్ప' బ్యూటీ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న గాయం నుంచి పూర్తిగా కోలుకున్నారు. ఇటీవలే ఎదురైన తుంటి గాయం కారణంగా కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్న ఆమె, త్వరలోనే తిరిగి కెమెరా ముందుకు రానున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా ఇంట్లో గడిపిన సరదా క్షణాలను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు."త్వరలోనే తిరిగి పనిలోకి వెళుతున్నాను. ఈ సమయాన్ని నేను కచ్చితంగా మిస్సవుతాను" అని రష్మిక తన పోస్టులో రాసుకొచ్చారు. విశ్రాంతి సమయంలో తాను కుటుంబంతో కలిసి ప్రార్థనలు చేయడం, సినిమాలు చూడటం, పజిల్స్ పూర్తి చేయడం, తన పెంపుడు జంతువులతో ఆడుకోవడం వంటి మధురమైన క్షణాలకు సంబంధించిన ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు.కొద్ది రోజుల క్రితం 'మైసా' అనే తన కొత్త చిత్రం షూటింగ్ సమయంలో రష్మిక తీవ్రమైన తుంటి గాయానికి గురైన విషయం తెలిసిందే. దీంతో ఆమెకు వైద్యులు విశ్రాంతిని సూచించారు. ఈ విరామం తనకు జీవితం పట్ల కొత్త దృక్పథాన్ని ఇచ్చిందని రష్మిక గతంలో పేర్కొన్నారు. "గతంలో తీరిక లేకుండా పనిచేస్తున్నప్పుడు 'నెమ్మదించడం' అనేది భయంగా అనిపించేది. కానీ ఇప్పుడు విశ్రాంతి తీసుకున్నాక, ఆ హడావిడి జీవితమే భయంగా అనిపిస్తోంది. బహుశా ఇదే జీవితం కావచ్చు" అంటూ ఆమె తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. రష్మిక తిరిగి కోలుకుని షూటింగ్‌కు సిద్ధం కావడం పట్ల ఆమె అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "నువ్వు పూర్తిగా కోలుకుని మళ్లీ పనిలో చేరడం చాలా సంతోషంగా ఉంది" "నిన్ను మళ్లీ తెరపై చూసేందుకు ఎదురుచూస్తున్నాం" అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. ఈ అప్‌డేట్‌తో ఆమె అభిమానులు తమ అభిమాన నటిని వెండితెరపై చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## టాక్సిక్'పై నెగెటివిటీ.. తీవ్రంగా స్పందించిన యశ్ తల్లి పుష్ప

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ కథానాయకుడిగా నటించిన 'టాక్సిక్' చిత్రంపై జరుగుతున్న నెగెటివ్ ప్రచారంపై ఆయన తల్లి పుష్ప తీవ్రంగా స్పందించారు. తన కుమారుడి ఎదుగుదలను చూసి కొందరు కావాలనే కుట్రలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై పుష్ప మాట్లాడుతూ, "నా కొడుకు టెర్రరిస్ట్ కాదు. అతను కర్ణాటకలోనే పుట్టి పెరిగాడు. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చి ఈ స్థాయికి ఎదిగాడు. అతని ఎదుగుదలను చూసి మీకెందుకు భయం? ఎందుకు అతనిపై ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారు?" అని ఆవేదన వ్యక్తం చేశారు. యశ్‌ను ఒక టెర్రరిస్ట్‌తో పోల్చుతూ జరుగుతున్న ప్రచారాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు.గతంలో నిర్మాత అల్లు అరవింద్ "కేజీఎఫ్ కు ముందు యశ్‌ను ఎవరికీ తెలియదు" అని చేసిన వ్యాఖ్యలకు పరోక్షంగా పుష్ప కౌంటర్ ఇచ్చారు. "కేజీఎఫ్ చిత్రంతో యశ్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. కానీ, అంతకు ముందే కన్నడలో ఎన్నో హిట్ చిత్రాల్లో నటించాడు. ఇక్కడ అతను అప్పటికే ఒక పెద్ద స్టార్. ఈ విషయం మరిచిపోయి కొందరు మాట్లాడుతున్నారు" అని ఆమె గుర్తుచేశారు. ప్రస్తుతం యశ్ ఎదుర్కొంటున్న పరిస్థితులపై మాట్లాడుతూ, "ఎలాంటి కుట్రలు చేసినా మేము భయపడం. వాటన్నింటినీ ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. నా కొడుకు పడుతున్న కష్టం నాకు తెలుసు. అతడిని దెబ్బతీయాలని చూసే ప్రయత్నాలు ఫలించవు" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. 'టాక్సిక్' సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచే కొన్ని వర్గాలు కావాలనే నెగెటివిటీని వ్యాప్తి చేస్తున్నాయని, దీని వెనుక పెద్ద కుట్రే ఉందని యశ్ అభిమానులు కూడా సోషల్ మీడియాలో ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో యశ్ తల్లి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



Edited, Printed,Published and Owned by **V. Madhusudan chary** , Lake view krishna residency.Flat no 102.Road no 4 Jaya nagarNear Ganesh Mandapam Kukatpally Telangana 500072, Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No 9966555449